ఇద్దరు జవాన్‌లకు సన్మానం



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజీవాడి గ్రామానికి చెందిన మామిండ్ల సవిత లింగం ఇద్దరు కుమారులు ఆర్మీ జవాన్‌లుగా ఎంపికైన విషయం విధితమే. అగ్ని వీర్‌లో మామిండ్ల బాను, సిఐఎస్ఎఫ్‌లో మామిండ్ల భగత్ ఎంపికయ్యారు. కాగా ఉద్యోగాలు పొందిన ఇద్దరు జవాన్‌లను గ్రామానికి చెందిన దీకొండ రామాంజనేయులు సోమవారం శాలువలతో సన్మానించారు. అనంతరం మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సేవ చేయడంలో ఎంపిక కావడంతో గ్రామానికి మంచి పేరు తెచ్చారని అన్నారు. గ్రామంలోని యువకులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని సూచించారు. భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1997-98 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్నేహితులందరూ ఒకచోట చేరి పాఠశాల పూర్వస్మృతులను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనాలు చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పసుపుబోర్డుకు ముందడుగు

- నేడు జాతీయ పసుపు బోర్డును వర్చువల్‌గా ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- బోర్డు చైర్మన్‌గా పల్లె గంగారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన కేంద్రం





పల్లె గంగారెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/ఆర్మూర్

పసుపు బోర్డు ఏర్పాటుకు ఎట్టకేలకు ముందడుగు పడింది. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని వర్చువల్‌గా కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ నేడు (మంగళవారం) ప్రారంభించనున్నారు. నగరంలోని ఓ ప్రయివేటు హోటల్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ గా పల్లె గంగారెడ్డి

కాగా జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్‌గా పల్లె గంగారెడ్డిని నియమిస్తూ భారత ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో మూడేళ్లపాటు కొనసాగనున్నారు. పల్లె గంగారెడ్డి ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. గతంలోపార్టీ జిల్లా ఇన్‌చార్జిగా పని చేశారు.

హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నాయకులు

ఆర్మూర్ : జాతీయ పసుపు బోర్డు కార్యాలయం జిల్లాకు రావడం హర్షనీయమని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు హర్షం వ్యక్తం చేశారు. పసుపుబోర్డు కోసం కృషి చేసిన ఎంపీ అరవింద్‌కు పసుపు రైతుల తరఫు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ప్రకటించారు.



పాలెపురాజు

ఎట్టకేలకు జీజీహెచ్‌కు కొత్తబాస్

- ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా పీడియాట్రిక్స్ హెచ్‌వోడీ ప్రొఫెసర్ డా. పి శ్రీనివాస్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు
- ఆస్పత్రిలో వరుస వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలు
- నవతెలంగాణతో పాటు ఇతర పత్రికల్లో కథనాలతో కదలిక



ప్రొ. డా.పి శ్రీనివాస్



డా.ప్రతిమరాజ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చోటుచేసుకున్న వరుస వివాదాల నేపథ్యంలో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. నవతెలంగాణతో పాటు ఇతర పత్రికల్లో వచ్చిన వరుస కథనాలతో జీజీహెచ్‌కు ఎట్టకేలకు కొత్త సూపరింటెండెంట్‌ను నియమిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. డా.ప్రతిమరాజ్ స్థానంలో ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా పీడి యాట్రిక్స్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.శ్రీనివాస్‌ను నియమిస్తూ వైద్య ఆరోగ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా చోంగ్తు ఆదేశాల మేరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మెడికల్ కళాశాలలో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పి.శ్రీనివాస్ ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా నియమితుల య్యారు. మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్‌గా 2021 ఫిబ్రవరి 5 నుంచి విధులు నిర్వర్తిస్తు న్నారు. మంగళవారం బాధ్యతలు స్వీకరించాను న్నారని సమాచారం.

గత కొన్ని సంవత్స రాలుగా జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ ప్రతిమారాజ్ స్థానంలో డా.పి శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించనున్నారు. జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించిన ప్రతిమారాజ్ వివాదాస్పదా లకు కేంద్ర బిందువుగా మారింది. ఇటీవల జిల్లా పర్యటనలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హెచ్చరించినా తీరు మారలేదు. ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించిన ఘటన జరిగి కొన్ని గంటలు మరవక ముందే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన వేడుకలు నిర్వహించి ఫంక్షన్ హాల్ గా మార్చిన దుస్థితిపై నవతెలంగాణతో పాటు ఇతర పత్రికల్లో కథనాలు వచ్చిన విషయం విధితమే. దీనిపై విచారణ చేసేందుకు వీలుగా ఆమెను ఆ పోస్టు నుంచి తొలగించి ఆ స్థానంలో శ్రీనివాస్ ను నియమించారు.

భోగ భాగ్యాల సంక్రాంతి

- అట్టహాసంగా భోగి వేడుకలు
- నేడు, రేపు సంక్రాంతి, కనుమ సంబరాలు
- కొనుగోలుదారులతో మార్కెట్‌లు కిటకిట
- అందుబాటులో రకరకాల గాలిపటాలు





నిజామాబాద్‌లోని నెహ్రూపార్క్ వద్ద వెలిసిన పతంగుల విక్రయాల కేంద్రాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

భోగి, సంక్రాంతి, కనుమ పండుగలతో తెలుగు ఇండ్లలో సందడిగా మారింది. మూడు రోజుల వేడుకలతో జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలు కళకళలాడుతున్నాయి. ఇంటింటా పిండి వంటలు, వాకిళ్లలో ముగ్గులు, కొత్త అల్లుళ్ల రాకతో పల్లెలన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి. ఇంటి ముంగిట గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాలు ఇలా వివిధ రకాల కార్యక్రమాలతో సందడిగా మారాయి. ఆడపడుచులు ఇండ్ల వాకిళ్లలో ముత్యాల ముగ్గులు వేసి తీరొక్క రంగులతో నింపి చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. కాగా సంక్రాంతి వేడుకల్లో సోమవారం మొదటి రోజు భోగి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాలనీల్లో భోగి మంటలు వెలగించారు. నేడు సంక్రాంతితో పాటు రేపు కనుమ పండగను నిర్వహించుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. చిన్నాపెద్ద గాలిపటాలు ఎగరేస్తూ సంబరాలు నిర్వహించుకుంటున్నారు.

జోరందుకున్న గాలిపటాల గిరాకీ

సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు ముందుగా గుర్తుకొచ్చేటివి గాలిపటాలు. పండగ సెలవులు కావడంతో చిన్నారులు గాలిపటాలు ఎగురవేస్తూ కాలనీలలో సందడి చేస్తున్నారు. రకరకాల గాలిపటాలను కొనుగోలు చేసి సంక్రాంతి సెలవులు ఉన్నన్ని రోజులు చిన్న పెద్ద అందరు కలిసి ఎగుర వేస్తూ ఆనందంగా గడుపుతారు. జిల్లా కేంద్రంలో పెద్ద పోస్ట్ ఆఫీస్ వద్ద గల ప్రాంతంలో చాలా మంది వ్యాపారులు గాలిపటాల షాపులను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రం కావడంతో పరిసర గ్రామాల ప్రజలు కూడా రకరకాల గాలిపటాలను కొనుగోలు చేసేందుకు వస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను ఆకట్టుకునేందుకు చోట భీమ్, కార్టూన్స్, మోడీ, ఇండియన్ ఫ్లాగ్, డోరేమాన్ వంటి గాలిపటాలను ప్రత్యేక ఆకర్షణగా పెట్టారు. దీనితో గాలిపటాల గిరాకీలు జోరందుకున్నాయి. ఈ గాలిపటాలు మార్కెట్లో రూ.3 నుండి రూ.150 వరకూ లభిస్తున్నాయి.

జనాలతో కిక్కిరిసిన షాపులు

సంక్రాంతి పండుగ సమయంలో ముఖ్యంగా వివిధ రకాల పిండివంటలు చేసి పండుగను సంబురంగా జరుపుకుంటారు. పండుగ రోజు ప్రజలు తమకు కావాల్సిన వస్తువులు కొనడానికి కిరాణా షాపుల వద్ద బారులు తీరుతున్నారు. దీనితో కిరాణా షాపులన్నీ కస్టమర్లతో కిటకిటలాడుతున్నాయి.

జిల్లా వ్యాప్తంగా భోగి సంబరాలు

జిల్లా వ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. సంక్రాంతి సంబరాలకు జిల్లా ప్రజలు భోగి మంటలతో స్వాగతం పలికారు. జిల్లా కేంద్రంలోని వివిధ వార్డుల్లో సోమవారం తెల్లవారుజామున ఇళ్లల్లో ఉన్న పాత వస్తువులను కుప్పలుగా చేసి భోగిమంటలు వేశారు. కొత్త ఆలోచనలతో కొత్తదనాన్ని కోరుకున్నారు. పాత అలవాట్లకు స్వస్తి పలికి మంచి ఆలోచనలతో కొత్తగా ముందడుగు వేయాలని భోగి మంటలు వేశారు.

పండగ వేల పెరిగిన ధరలు

కామారెడ్డి : పండుగ వేళ.. పెరిగిన ధరలు సామాన్యుడి నడ్డీ విరుస్తున్నాయి. మంచినూనె ధరల కొద్ది మేర తగ్గడం ఉపశమనం కల్పించినా.. ఇతరాత్ర వస్తువుల ధరలు పెరిగాయి. సంక్రాంతి పండుగకు నేరేడు పండ్లు అత్యవసర కాగా అవి గతంలో పది రూపాయలకు అమ్మిన గ్లాస్ నేడు 25 రూపాయలకు పైగా అమ్ముతున్నారు. ప్రజలు తప్పని పరిస్థితుల్లో వాటిని కొనుగోలు చేయక తప్పడం లేదు. అదే విధంగా చెరుకు గడలు సైతం చిన్నచిన్న ముక్కలు ఐదు నుంచి పది రూపాయల చొప్పున విక్రయిస్తున్నారు. జీడి పండ్లు 50 గ్రాములకు 30 రూపాయలు పలుకుతుంది. మొన్నటి వరకు పది నుంచి పదిహేను రూపాయలు ఉండగా.. నేడు అవి 30కి పైగా విక్రయిస్తున్నారు.

నోము ధరలు సైతం..

సంక్రాంతి పండుగలో మహిళలు ప్రత్యేకంగా తోటి మహిళలకు తమను నాలుగుకాలాల పాటు ముత్తైదులుగా ఉండేలా ఆశీర్వదించాలని కోరుతూ ఇట్టి నోములను వాయనాలుగా ఇస్తూ ఉంటారు. ఇందులో ఒక్కొక్క రకంగా చెందినవి మొత్తం 14 పీసులను ఇస్తూ ఉంటారు. వీటి ధరలు సైతం రూ.50కి చేరింది. పండుగలు వస్తున్నాయంటే చాలు.. ధరలు పెంచేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు.



భోగిపండ్లు విక్రయిస్తున్న పలువురు చిరువ్యాపారులు..



భోగి మంటల కోసం పిడకలు సైతం విక్రయాలు

పిల్లల ఆనందం కోసమే..

సురేష్ పంతులు వినియోగదరుడు



సంవత్సరానికి ఒకరోజు పిల్లలు ఆనందంగా గడిపే రోజులు ఈ సంక్రాంతి సెలవు వారి ఆనందం కోసం పతంగులను కొనుగోలు చేయడం వారితో ఆకాశంలోకి ఎగిరివేయడం, వారి సంతోషంలో తల్లిదండ్రులుగా మేము పాలుపంచుకుంటాం.

ప్లాస్టిక్ మాంజాపై నిషేధం నామమాత్రం

- ప్రకటనలకే పోలీస్‌శాఖ పరిమితం..
- బహిరంగంగా విక్రయిస్తున్నా చర్యలు శూన్యం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్లాస్టిక్ మాంజా ప్రమాదకరంగా మారడంతో నిషేధించారు. కానీ బహిరంగ మార్కెట్‌లో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నా అటు వైపు అధికారులు, పోలీస్ శాఖ కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. కేవలం ప్రకటనలకే పరిమితం అవుతున్నారని, పెద్దఎత్తున బహిరంగంగా విక్రయిస్తున్నా ఆకస్మిక తనిఖీలు లేకపోవడం, తమకు ఫిర్యాదులు అందలేవని కారణం చూపుతూ వ్యాపారులకు హితోదకంగా సహకరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా సంక్రాంతి పండుగ సందర్భంగా చిన్నారులు, పెద్దలు సరదాగా గాలిపటాలను ఎగరవేసి ఆనందించాల్సిన సమయంలో గాలిపటాల మాంజా కారణంగా కొందరికి తీవ్ర గాయాల పాలైన ఘటనలు నిత్యం చోటుచేసుకుంటూనే ఉన్నాయి. మార్కెట్లో విక్రయించే ప్లాస్టిక్ మాంజల కారణంగా ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న, నడుచుకుంటా వెళ్తున్న వారి మెడ, చెవి, చేతులు,తెగిపోయి ప్రమాదాలకు గురవుతున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు, చుట్టుపక్కల గల ఆయా మండలాలలో చైనా మంజలను విస్తున్నారు. ప్రభుత్వం విక్రయించ రాదు అని ఆదేశాలున్నప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా వ్యాపారస్తులు పెద్ద మొత్తంలో డంపు చేసుకొని విక్రయిస్తున్నారు. ఎక్కడ దొరకని మంజాను నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో యువకులు 500 నుండి 1000 రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా పోలీసులు వ్యాపారస్తులపై పోలీసులు నిఘా పెట్టి ప్లాస్టిక్ మాంజా అమ్మిన వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కానీ పోలీసులు నామమాత్రంగానే తనిఖీలు చేసి కేసులు పెడుతున్నారే తప్ప పక్కాగా చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రజల ప్రాణాలు చిన్నారుల ప్రాణాల తో చెలగాటమాడుతున్న మాంజా వ్యాపారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంక్రాంతి పండగ గాలిపటాల సరదా కాస్త ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం అవుతున్న సమయంలో పోలీసులు స్పందించి నగరంలో తనిఖీలు చేసి చైనా విక్రయిస్తున్న వారిపై, గాలిపటాలను ఎగురవేస్తున్న యువకులపై చర్యలు తీసుకోవాలని, ప్రతి మండలాలలో చైనా మాంజా ద్వారా గాలిపటాలను ఎగురవేస్తే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.



ప్లాస్టిక్ మాంజాతో బాలుడికి గాయాలు



నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

తెగిన గాలిపటం దారం మెడకు తగిలి బాలుడు గాయపడిన ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ వద్ద మధ్యాహ్న సమయంలో పలువురు చిన్నారులు గాలిపటాలను ఎగరేసుకుం టున్నారు. ఎగురుతున్న గాలిపడాలను చూస్తూ రఘు(3) ఇంటి బయట నిలబడ్డాడు. ఇంతలో ఓ తెగిన గాలిపటం దారం ఇంటి బయట పతంగులను చూస్తున్న రఘు మెడకు తగలడంతో గాయమయ్యింది. వెంటనే పిల్లోడి కేకలతో పరిగెత్తుకొచ్చిన తండ్రి సురేష్ పరిశీలించగా రఘు మెడపై గాయం కనిపించింది. పక్కనే పడి ఉన్న పతంగిని పరిశీలించగా ప్లాస్టిక్ మాంజా కనిపించింది. వెంటనే ఈ విషయాన్ని సురేష్ స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. మాంజ మెడకు తగిలి గాయపడ్డ రఘును ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గాయం తీవ్రత ఎక్కువ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

కాగా ఒకపక్క ప్రభుత్వం ప్లాస్టిక్ మాంజాను నిషేధించినప్పటికీ గ్రామాల్లో దొంగచాటుగా వ్యాపారులు విక్రయిస్తున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. నిషేధిత మాంజా విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్లాస్టిక్ మాంజా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

నిషేధించిన ప్లాస్టిక్ మాంజను కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో విక్రయిస్తున్న కావలి యాదగిరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ రెడ్డి సోమవారం తెలిపారు. యాదగిరి తన షాపులో సంక్రాంతి పండుగ సందర్భంగా నిషేధిత మాంజను అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు అతని షాపు నుండిమాంజను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జీజీహెచ్‌లో ఆది నుంచీ వివాదాలే

- కరోనా నుంచి మొదలు.. మొన్నటి బర్త్‌డే వరకు
- ఎట్టకేలకు ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను మారుస్తూ ఉత్తర్వులు జారీ



నవతెలంగాణ-కంఠేశ్వర్/నిజామాబాద్ సిటీ

ప్రభుత్వ జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పని చేసి ప్రతిమారాజ్‌పై ఆది నుంచి వివాదాలే కొనసాగాయి. కరోనా సమయంలో ఇంజక్షన్‌లతో మొదలు.. మొన్నటి బర్త్ డే సెలబ్రేషన్స్ వరకు అనేక వివాదాలు చుట్టుముట్టాయి. నాలుగు సంవత్సరాల 5 నెలల పాటు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తించారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో డాక్టర్ ప్రతిమరాజ్ జనరల్ మెడిసిన్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ గా 2013 ఆగస్టు 31న జాయిన్ అయ్యారు. అప్పటి నుండి 2017 మే 16 వరకు అసోసియేట్ ప్రొఫెసర్‌గా 3 సంవత్సరాల 8 నెలల 18 రోజులు తదనంతరం 2017 మే 17 నుండి 2020 జూలై 25 వరకు 3 సంవత్సరాల 2 నెలల 8 రోజులు ప్రొఫెసర్ గా విధులు నిర్వర్తించారు. అదే సమయంలో కోవిడ్ రావడంతో కరోనా విభాగానికి చెందిన బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఇన్చార్జ్ సూపరింటెండెంట్‌గా నియమిస్తూ 2020 జూలై 26న ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటి నుంచి 2025 జనవరి వరకు 4 సంవత్సరాల 5 నెలల 1 రోజు విధులు నిర్వర్తించారు. కాగా నిజామాబాద్ గవర్నమెంట్ మెడికల్ కళాశాలకు 11 సంవత్సరాల 5 నెలల గా విధులు నిర్వహిస్తూనే ఉన్నారు.

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో రకాల సమస్యలను కూడా ఎదుర్కొంటూ ముందుకు కొనసాగారు. 2024 మే నెలలో నాణ్యమైన ఆహారము గుడ్లు అందడం లేదని, 2023 ఏప్రిల్ నెలలో గత జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు వితర్రావు చెప్పినా సక్రమమైన వైద్యం అందించలేదని ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా 2023 మార్చి ఏప్రిల్ నెలలో ఒక రోగిని కాలితో లాక్కెళ్లిన ఘటన పెద్ద చర్చగా మారింది. దీంతో పాటు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీకి చెందిన 9 కోట్ల నష్టం వాటి ల్లింది అనే దానిపైన ఇప్పటివరకు ఎటువంటి విచారణ చేపట్టకుండా వదిలేయడం కూడా ఒక నిర్లక్ష్యంగా భావిస్తున్నారు. కరోనా సమయంలో రెమ్‌డీసీవర్ ఇంజక్షన్ లపై అవకతవకలు జరిగినట్టు ఆరోపణలు వ్యక్తమై య్యాయి. అయితే 2022 నవంబర్‌లో ఆర్‌టీఏ (రైట్ ఇన్‌ఫర్‌మెషన్ యాక్ట్) కింద దరఖాస్తు చేయగా.. వారిని విచారణకు పిలిచి హైరానా చేశారని చాలా విపరీతమైన చర్చ జరిగింది.

2021 డిసెంబర్‌లో రెగ్యులర్ సూపరింటెండెంట్‌గా వాల్య వస్తున్నారని ఒకటి రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారని ప్రచారం జరిగినప్పటికీ అది జరగకుండా పలు అధికారులు ప్రజాప్రతినిధులతో అధికారి రాకుండా పలువురు అడ్డుకున్నారని ఆరోపణ వ్యక్తమైయ్యాయి. అంతేకాకుండా 2024లో ఆగస్టులో పలువురు ప్రొఫెసర్లు బదిలీపై వెళ్లిన నిజామాబాద్ సూపరింటెండెంట్‌గా ఉన్నవారు ఎక్కడికి బదిలీ కాలేరు అని అంతేగాకుండా సెప్టెంబర్ నెలలో పలువురు సూపరింటెండెంట్‌లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలలో బదిలీలు జరిగినప్పటికీ నిజామాబాద్‌కు ఎవరు రాకపోవడం కూడా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. కాగా తాజాగా 8వ తేదీనా ఓ రోగికి వైద్యం నిరాకరించడంతో సుమారు 5 గంటల పాటు ఆస్పత్రి గేటు వద్ద బాధిత కుటుంబీకులు పడిగాపులు కాశారని, చివరకు ఎమ్మెల్యే ఫోన్ చేస్తే వైద్యం అందించిన పరిస్థితి నెలకొంది. కానీ మరుసటి రోజే శనివారం సూపరింటెండెంట్ పుట్టినరోజు ఉండటంతో ఆ పుట్టిన రోజును చాలా ఘనంగా వైభవంగా చేసుకోవడంతో తీవ్ర విమర్శలు వ్యక్తమైయ్యాయి. ఈనేపథ్యంలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ చర్యలు చేపట్టిందని అధికారులు అంటున్నారు.

కానీ ఈ అంశంపై సొంత శాఖ వారు కాకుండా వేరే ఇతర శాఖ వారు వచ్చి విచారణ చేపట్టాలని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో పనిచేసే ఉద్యోగుల అంటున్న మాట. అంతే కాకుండా పలు ఉద్యోగస్తులు పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక ఉద్యోగి వద్ద నుండి 500 రూపాయలు చొప్పున వసూలు చేసినట్టు సైతం ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

లిఫ్ట్ ఇచ్చి బంగారం చోరీ

గుర్తుతెలియని వ్యక్తులను గుడ్డిగా నమ్మొద్దు : పోలీసుల సూచన

నవతెలంగాణ-నిజాంసాగర్

లిఫ్ట్ ఇచ్చి బంగారం ఎత్తుకెళ్లిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండలంలోని మంగళూరు గ్రామనికి చెందిన గైని లచ్చవ్వ, గైని విట్టల్ కిష్టాపూర్ గ్రామానికి వెళ్లి ఆదివారం నాడు సాయంత్రం 6 గంటలకు మంగుళూరు గ్రామానికి పిట్లం నుండి నడుచుకుంటూ వస్తున్నారు. ఈ క్రమంలో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి లచ్చవ్వను, విట్టల్‌ను మంగుళూరు గ్రామంలో దింపుతా అని చెప్పి వాళ్ళను నమ్మించి అతని బండి పై తీసుకెళ్లి మద్యం తాగించి లచ్చవ్వ మెడలోని బంగారం గుండ్లు, చెవికి ఉన్న నాగులు లాక్కొని పారిపోయాడు. దీంతో బాధితులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ సోమవారం సాయంత్రం తెలిపారు. విట్టల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తుల మాయమాటలు నమ్మి మండలంలోని ప్రజలు ఎవరు కూడా మోసపోవద్దని ఆయన ప్రజలకు సూచించారు.

జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ ఆనందం పంచాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే సమకూరాలని, అనుకున్న పనులన్నీ నెరవేరాలని, ఏడాది పొడుగునా ఇంటింటా సిరుల కాంతులు విలసిల్లాలని అభిలషించారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

బీజేపీ ఇందల్‌వాయి మండలాధ్యక్షునిగా లోలం సత్యనారాయణ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

బీజేపీ ఇందల్‌వాయి మండలాధ్యక్షునిగా లోలం సత్యనారాయణ నియమితులయ్యారు. మండలంలోని మల్లాపూర్ సర్పంచ్‌గా ఐదేండ్లపాటు ఉంటూ గ్రామస్తుల కు ఎనలేని సేవ చేశారు. అనంతరం మం డల సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్‌గా ఉన్నారు. ఏ పార్టీలో ఉన్నా అంకితభావంతో పనిచేస్తారనే గుర్తింపు లోలం సత్యనారాయణకు ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాధ్యక్షునిగా తనను నియమించిన పార్టీ పెద్దలకు, అలాగే తనకు ఈ పదవి రావడానికి సహకరించిన మండల పార్టీ నాయకులకు, అలాగే తోటి కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడ్డవారికి పార్టీ గుర్తిస్తుందనేందుకు తానే ఒక ఉదాహరణ అన్నారు.

రాష్ట్ర ప్రాంతీయ రవాణా సంస్థ అథారిటీ సభ్యుడు రాజ నరేందర్ గౌడ్‌కు సన్మానం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాష్ట్ర ప్రాంతీయ రవాణా సంస్థ అథారిటీ సభ్యుడిగా నియమితులైన బిసి నాయకులు రాజా నరేందర్‌గౌడ్‌ను వారి స్వగృహంలో బిసిటియు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శాలువా పూల బొకేతో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, గౌరవ సలహాదారులు రమణ స్వామి, ఇందల్వాయి మండల బిసిటియు అధ్యక్షులు గంగా మోహన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాలుడు అదృశ్యం



నాగరాజు (ఫైల్)

నవతెలంగాణ-పొతంగల్

బాలుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన వన్నె నాగరాజు (15) అనే బాలుడు ఈ నెల 11న సాయంత్రం 6 నుంచి కనపడటం లేదని ఎస్ఐ సందీప్ తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు ఎస్ఐ కోటగిరి 8712659878, సిఐ రుద్రూర్ 8712659875 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ట్రాక్టర్, బైక్ ఢీకొని ఒకరు మృతి

నవతెలంగాణ-పొతంగల్

ట్రాక్టర్, బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతిచెందారు. ఈ ఘటన మండలంలోని జల్లాపల్లి ఆబాది గ్రామం వద్ద పొతంగల్-బీర్కూర్ రహదారిపై ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని సాంగ్వి గ్రామానికి చెందిన యాదు (32) కుటుంబం ఎత్తొండ గ్రామానికి వలస వచ్చి జీవిస్తుంది. ఇసుక ఖాళీ చేసి పొతంగల్ వైపు అతివేగంతో వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న బైకు జల్లపల్లి ఆబాది వైకుంఠధామం వద్ద బలంగా ఢీకొనడంతో యాదు చనిపోగా.. అతని భార్య ఇద్దరు పిల్లలకు తీవ్రగాయాలయ్యాయి. అక్కడకు చేరుకున్న స్థానికులు అంబులెన్సులో క్షతగాత్రులను బోధన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చెరుకున్న పోలీసులు ట్రాక్టర్, బైకులను స్వాధీనం చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. అతివేగంగా నడుపుతూ, ప్రజలకు ఆటంకంగా మారిన ఇసుక ట్రాక్టర్లపై పోలీసుల నియంత్రణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సుంకరి వినోద్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

రూరల్ బిజెపి మండల శాఖ మాజీ అధ్యక్షులు తొర్తి రోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ మండల శాఖ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుంకరి వినోద్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మంచి విజయం సాధించాలని పార్టీని బలోపేతం చేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మాజీ మండల ప్రధాన కార్యదర్శి రవిగౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సతీష్, ఉపాధ్యక్షుడు పండరి, మండల ఉపాధ్యక్షులు కోమన్‌పల్లి శ్రీనివాస్, బీసీ మోర్చా మండలాధ్యక్షుడు విగ్నేశ్వర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు కృష్ణ, వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు భాను, చింత శ్రీనివాస్‌గౌడ్, జగదీష్, మహిపాల్, రాజేందర్, శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందూరు తిరుమలలో కన్నులపండువగా 'శ్రీ గోదా రంగనాథ' కళ్యాణం



హోమం నిర్వహిస్తున్న భక్తులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని నర్సింగ్‌పల్లి ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో సోమవారం "శ్రీ గోదా రంగనాథ" కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. గోదా కళ్యాణంతో పరమ పవిత్రమైన ధనుర్మాసం ముగుస్తుందని ఆచార్యులు సంపత్ కుమారాచార్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రోహిత్ కుమారాచార్య, విజయ్ స్వామి, ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ నర్సింహరెడ్డి దంపతులు, నర్సారెడ్డి, రమేష్, నరాల సుధాకర్ దంపతులు, మురళి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలి

- ప్లాస్టిక్ మాంజా అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలు బిల్డింగ్‌లపై గాలిపటాలను ఎగురవేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని, తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని వేల్పూర్ ఎస్సై బి.సంజీవ్ సోమవారం తెలిపారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ మాంజ విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు పేర్కొన్నారు. చైనా మాంజను ఉపయోగించి గాలిపటాలు ఎగురవేసే క్రమంలో ఎన్నో పక్షులు, ప్రజలు కూడా ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకమున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా.. నేరమేనని తెలిపారు. ప్లాస్టిక్ మాంజా అమ్మితే జైలు శిక్షతోపాటు, పదివేల జరిమానా కూడా ఉందన్నారు. కిరాణా షాపుల్లో, కైట్ షాపుల్లో చైనామాంజ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

టీడీపీలో చేరిన 26వ వార్డు కౌన్సిలర్



టీడీపీలో చేరిన కౌన్సిలర్ రమేష్

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపాలిటీ 26వ వార్డు కౌన్సిలర్ ఎస్ఆర్ రమేష్ సోమవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కౌన్సిలర్‌గా భారీ మెజారిటీతో గెలిచిన ఆయన.. తెలుగుదేశం పార్టీ విధి విధానాలు, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి నచ్చి చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరినట్టు టీడీపీ పార్లమెంట్ జిల్లా కన్వీనర్ దేగాం యాదాగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలోకి పలువురిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం అంబికా లింగం, ఆర్మూర్ నియోజకవర్గం నుంచి గడ్డం ప్రభాకర్, మహిళ నాయకులు బిందు, రాషిద, వినోద్ కుమార్, రెంజర్ల సురేష్, అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహ, కల్లెడ గంగాధర్, గడ్డం ప్రభాకర్, చిలుక సత్యనారాయణ, అంబిక లింగం, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, పసుల రాజు, అర్సపల్లి అశోక్, పురుషోత్తం, గంగోని రాజేశ్వర్, పోశెట్టి, అక్తర్ బేగం, రమేష్, బిందు, రమ్య, రషీద బేగం, దేవి బాబు, అజీసుద్దీన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీత్‌సింగ్ దల్లేవాలా ప్రాణాలకు ముప్పు

- కేంద్ర ప్రభుత్వం కండ్లు తెరవాలి
- ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య



మాట్లాడుతున్న ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

భారత వ్యవసాయ రంగాన్ని కాపాడాలని, రైతును రక్షించాలంటూ దేశంలో వ్యవసాయ రంగ రక్షణకు, రైతు గిట్టుబాటు ధరలకై ముఖ్యంగా ఎంఎస్‌పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకురావాలని, నూతన మార్కెట్ వ్యవసాయ విధానాలను విరమించుకోవాలని, రైతు ఉద్యమానికి మోడీ ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని, పంజాబ్‌లో రైతు నాయకులు జగ్జీత్‌సింగ్ దల్లేవాలా గత 46 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారని, ఆయన ఆరోగ్యం రోజురోజుకూ క్షీణిస్తుందని వీరి ప్రాణాలు ఇప్పుడా అప్పుడా అన్నట్లు ఉన్న కేంద్ర ప్రభుత్వం స్పందించక, ఆయన ప్రాణాలకు ఎలాంటి ముప్పు ఏర్పడినా అది కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని అఖిల భారత రైతు సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూరు భూమయ్య అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమయ్య మాట్లాడారు. కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠంపై నిలబెడుతుందని అన్నారు. దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పుతుందని, పచ్చటి పంట పొలాలను దానిమీద ఆధారపడ్డ రైతులను వారి భూముల నుంచి బేధాకలు చేసి అలాంటి భూములను అదానీ, అంబానీలకు మోడీ ప్రభుత్వం అప్పచెప్పుతుందని వారన్నారు. వ్యవసాయ రంగంలో తెచ్చిన నల్లచట్టాల రద్దు కోసం 13 నెలల పాటు జరిగిన రైతు ఉద్యమంలో 750 మంది రైతుల ప్రాణాలు బలిగొన్న కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు రైతు నాయకులు దల్లేవాలా ప్రాణాలతో కూడా చెలగాటమాడుతుందని భూమయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రైతు ఉద్యమ నాయకులతో చర్చలు జరపాలని, ఎంఎస్పి మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని, భారత రైతును రుణ విముక్తులను చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని రైతాంగ సమస్యలన్నీ పరిష్కరిం చి దల్లేవాలాతో చర్చలు జరిపి వారి దీక్షను విరమింప చేయాలనీ వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు టి.కృష్ణగౌడ్, సహాయ కార్యదర్శి బి.దేవస్వామి, డి.పద్మ బన్నీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో.. పత్రికల పాత్ర కీలకం

- 'నవతెలంగాణ పాఠకులకు' శుభాకాంక్షలు
- క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి



నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర చాలా కీలకమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. ప్రజల సమస్యలను పత్రిక ద్వారా వెలుగులోకి తేవాలని ఆయన కోరారు. సోమవారం నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను బాల్కొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలికితీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ దినపత్రిక పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ, ముప్కాల్ మండలాల అధ్యక్షులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ముస్కు భూమేశ్వర్‌రెడ్డి, నాయకులు నాగంపేట్ శేఖర్, సామ వెంకట్‌రెడ్డి, ఎంఏ షాహిద్, సయ్యద్ ఫయాజ్, సాగర్ యాదవ్, గాండ్ల రాజేష్, ఈపి నారాయణ, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

యశోబుద్ధ ఫౌండేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పలువురు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం యశోబుద్ధ ఫౌండేషన్ బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా - (తెలంగాణ) క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సుంకరి విజయ్ మాట్లాడుతూ భారత దేశ ప్రజలు తథాగదా బుద్ధుడి, మహనీయులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే ఆలోచన విధానంలో, వారి అడుగుజాడల్లో జీవన శైలి కొనసాగించాలని యశోబుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ ఫౌండేషన్ వారి సంకల్పం చాలా గొప్పదన్నారు. గొప్పవారు ఆశించిన విధంగా మహనీయుల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా నడుచుకుంటూ ముందుకు కొనసాగుతామని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, యశోబుద్ధ సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ వ్యవస్థాపక సభ్యులు రవీందర్, రత్నం, శంకర్, అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ నిమ్మ ప్రసాద్, లెక్చరర్ సాయన్న, క్రియాశీల కార్యదర్శి గుర్రం నరేష్, కార్యదర్శి నరేందర్, సన్నీ, మాజీ ఉప సర్పంచ్ గంగారాం, శైలేందర్, వినయ్, రాకేష్, ఆంజనేయులు, శ్రీధర్, అశోక్, వివిధ గ్రామాల అంబేద్కర్ యూత్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఆర్మూర్

మద్యానికి బానిసై ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లా కేంద్రంలోని హబీబ్‌నగర్‌కు చెందిన సయ్యద్ ఫక్రు (40) పట్టణంలోని పెర్కిట్ శివారులోని చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. సయ్యద్ ఫక్రు పెయింటర్‌గా పనిచేస్తూ జీవిస్తున్నాడు. అప్పుడప్పుడు ఆర్మూర్ పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో తన తల్లి గారింటికి వచ్చి పోయేవాడు. 15 రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. మద్యానికి బానిసైన ఆయన జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఇస్సాపల్లిలో ముగ్గుల పోటీలు

- మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం
- ఈరవత్రి ఫౌండేషన్ చైర్మన్ సీఏ రాజశేఖర్

నవతెలంగాణ-ఆర్మూర్

ఏటువంటి లాభాపేక్ష లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఈరవత్రి ఫౌండేషన్ చైర్మన్ సీఏ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యారంగంలో 40 సంవత్సరాలుగా ఎనలేని సేవలు అందించిన నాన్నగారి జ్ఞాపకార్థం ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా సంక్రాంతి పండగ పురస్కరించుకొని మండలంలోని ఇస్సపల్లి గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్టు, గెలుపొందిన వారికి బహుమతులు సైతం అందజేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సత్యనారాయణ, అర్గుల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ అంత్యక్రియల్లో నిజామాబాద్ పోలీసులు

- అంత్యక్రియల ఖర్చులకు రూ.30 వేలు అందజేత



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ 1312 బి.కిషన్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ ఏజీ ఆసుపత్రిలో చికిత్స పొందు తూ పరిస్థితి విషమించి 18 డిసెంబర్ నాడు అడ్మిట్ అవ్వగా ఆదివారం మృతిచెందారు. వారి అంత్యక్రియలు సోమవారం వారి ఇంటి వద్ద గంగస్తాన్ ఫేస్2లో జరిగాయి. అంత్యక్రియలలో టౌన్ ఏసిపి రాజా వెంకట్‌రెడ్డి, డిచ్‌పల్లి సిఐ మల్లేశం, ఇందల్వాయి ఇంచార్జ్ ఎం.సత్యం, పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు ఎండి షకిల్ పాషా, ఇందల్వాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకుముందు నిజామాబాద్ పట్టణ ఏసీపీ చేతుల మీదుగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.30 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా చంద్రకాంత్



చంద్రకాంత్‌ను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి నూతన బిజెపి మండలాధ్యక్షుడుగా ఎన్నికైన చంద్రకాంత్‌ను డిచ్‌పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చంద్రకాంత్ మాట్లాడుతూ.. మండల అధ్యక్ష ఎన్నిక కోసం సహకరించి ఈ పదవి రావడానికి ముఖ్య కారకులైన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, నిజామాబాద్ జిల్లా రథసారథి దినేష్ కులాచారి, పార్లమెంటు కన్వీనర్ గద్దె భూమన్న, మండలంలోని అన్ని గ్రామాల సీనియర్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక నుంచి రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి రాబోయే గ్రామస్థాయి స్థానిక సంస్థల ఎన్నికలకు డిచ్‌పల్లి మండలంలో అత్యధిక సీట్లు గెలిపించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి, బీజేపీ జిల్లా కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ శివారెడ్డి, నడిపల్లి మాజీ సర్పంచ్ సతీష్ రావు, నాయకులు లక్ష్మీనారాయణ, చౌకి లక్ష్మణ్, అబ్బులు, సురేష్, చంద్రకాంత్, భరత్, రమణ, రాజ్‌కుమార్, వినోద్‌రెడ్డి, బీజేవైఎం నాయకులు, అన్ని గ్రామాల బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణ యువ వ్యాపారవేత్త పడకంటి రాముకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం



నవతెలంగాణ-కంఠేశ్వర్

కలకత్తాలో జాతీయ స్థాయిలో జరిగే వ్యాపారవేత్తల సదస్సుకు తెలంగాణలోని నిజామాబాద్ నుంచి పడకంటి రామును ముఖ్య అతిదిగా ఆహ్వానం అందింది. దీంతో ఆయనను ప్రముఖులు అభినందిం చారు. పడకంటి రాము నిరుపేద కుటుంబంలో పుట్టి ఎవరి సహాయం లేకుండా కేవలం రూ.1500లతో సాత్విక ట్రేడ్ మీడియా అనే కమోడిటీ ఇన్ఫో సర్వీసెస్ బిజినెస్ 2011లో స్థాపించి అతి తక్కువ కాలంలోనే సామాన్యుడు సాధించలేని ఎన్నో విజయాలను సాధిం చాడు. ఎంతో ప్రతిభ కలిగి కూడా సింపుల్‌గా ఉంటూనే ఆర్థికంగా ఎంతో మంది పేద వారికి ఆదర్శంగా నిలిచే గొప్ప స్థాయికి ఎదిగి ఎందరికో ఉపాధిని కల్పిస్తూ మాన వతా దృక్పథంతో సహాయం చేస్తూ అతి తక్కువ కాలంలో అనేక రకాల వ్యాపారాలను స్థాపించారు. ప్రముఖ వ్యాపారస్తులకు సైతం వ్యాపార సలహాలిచ్చే స్థాయికి ఎదిగారు. తన పట్టుదల శ్రమకు ఇదొక అపూర్వ గుర్తింపుగా జాతీయ స్థాయిలో ప్రముఖ వ్యాపారులు, రాజకీయ నాయకులు యువత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

- ఆటోలలో డ్రైవర్‌కు ఇరువైపులా అదనపు సీట్ల తొలగింపు



రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం నిజామాబాద్ బోధన్ బస్టాండు వద్ద ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, ఎస్సై చంద్రమోహన్, రహమతుల్లా సిబ్బంది ట్రాఫిక్ నియమ నిబంధనలపై ఆటో డ్రైవర్లకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆటోలలో అదనపు ప్యాసింజర్స్‌ను కూర్చొనివ్వవద్దని, డ్రైవర్స్‌కు ఇరువైపులా అదనపు సీట్లపై ప్రయాణీకులను అనుమతించవద్దని, ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, డ్రైవర్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వూఫర్ బాక్స్ ఆటోలలో ఉంచి సౌండ్ పొల్యూషన్ కలిగించవద్దని పలు సూచనలు చేశారు. అనంతరం 20 ఆటోలలో డ్రైవర్‌కు ఇరువైపులా అదనపు సీట్లు తొలగించి ప్యాసింజర్స్‌ను డ్రైవర్ పక్కన అనుమతించవద్దని హెచ్చరించారు. లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటో డ్రైవర్లకు ఇరువైపులా ఉండే సీట్లను ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో తొలగించారు.

గ్రామ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేసిన పలువురు

నవతెలంగాణ-పొతంగల్

మండలంలోని హంగర్గా ఫారంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, వారి పనికి గుర్తుంపుగా మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, సజ్జద్ దుప్పట్లను సోమ వారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాపురావు, కృష్ణనాయక్, వలియొద్దీన్, నాసర్, నాగు, బుజ్జిబాబు, రబ్బని తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీ లక్ష్మమ్మ దేవి జాతర

- చద్మల్‌లో ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండలంలోని చద్మల్ తండా గ్రామపంచాయతీలో శ్రీ లక్ష్మీమాదేవి జాతర ప్రతి సంవత్సరం జనవరి 14వ తేదీన జరిగే ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్న గ్రామస్తులు తెలిపారు. దేవి సేవలో రెండు రోజులుగా జరుగుతున్న కార్యక్రమంలో గ్రామ నాయకులు, చుట్టుపక్కల తండా వాసులు పాల్గొంటారని తెలిపారు. నేడు మంగవారం రోజున హెూమ కార్యక్రమం అన్నదానం ఉంటుందని, ఈ జాతరలో దాదాపుగా 18 నుంచి 20 వేల మంది ప్రజలు పాల్గొంటారని తెలిపారు. ఈ సారి జరిగే కార్యక్రమానికి భక్తులు భారీ ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ నాయకులు కోరారు. జాతరకు చేరుకోవడానికి నిజామాబాద్ నుండి గాంధారి నుండి బస్సు సౌకర్యం ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. జాతర ఉత్సవాల్లో భాగంగా గత రెండు రోజులుగా తండాలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

పండుగ వేళ.. కూరగాయలు పిరం



నవతెలంగాణ-మద్నూర్

పండుగ వేళ కూరగాయల ధరలు పిరమైనట్టు ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రంలో భోగి పండుగ వేళ సోమవారం అంగడి నిర్వహించగా.. ధరలు అమాంతంగా పెరిగినట్టు వినియోగదారులు పేర్కొన్నారు. టమాట మినహా.. మిగతా కూరగాయలు కిలో రూ.100 పలికాయి. సంక్రాంతి పండుగకు అన్ని రకాల కూరగాయలు ప్రతి ఒక్కరికి అవసరం. ఇదే ఆసరాగా చేసుకుని వ్యాపారులు కూరగాయల ధరలను పావు కిలో రూ.30కి, కిలోకు రూ.100 చొప్పున అమ్మకాలు చేపడుతున్నారు. అంగట్లో కూరగాయలు పిరం అయ్యాయని జనాలంతా ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం అంగట్లో జనాలు చూస్తుంటే పండుగ అంగడి జనాలతో నిండింది.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని వివిధ గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. గోకుల్ తండాలో కేతావత్ గోవింద్ నాయక్‌కు రూ 60,000 మేఘావత్ సీతకు రు 36,000 కేతావత్ అర్చనకు రూ11000 మండలం కేంద్రంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మా గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్, రంగు రవీందర్ గౌడ్, అమ్ముల పశుపతి, జెసిబి శేఖర్, నామాల రవి, మోహన్ నాయక్, అరవింద్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండల కేంద్రమైన తాడ్వాయిలో సోమవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ లేక వాహనం నడుపుతు హెల్మెట్ ధరించని పలువురికి జరిమాన విధించారు. మద్యం సేవించి వాహనం నడుస్తున్న వారికి పరీక్షలు జరిపారు. లైసెన్స్ లేక హెల్మెట్ ధరించక మైనర్లు వాహనాలు నడిపితే కే సులు నమోదు చేస్తామన్నారు.

రక్తదానం అభినందనీయం

నవతెలంగాణ-మద్నూర్

రక్త దానానికి యువకులు ముందుకు రావడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మండలంలోని చిన్నతడుగూరు గ్రామ యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కాగా వారి సేవలు అభినందనీయమని అభినందించారు. ఈ సందర్భంగా ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ రక్తదానాన్ని హైదరాబాదులోని నిలోఫర్ ఆసుపత్రి సిబ్బంది సేకరించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



ఆలయాభివృద్ధికి ఆర్థిక సాయం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

పట్టణ కేంద్రంలోని దక్షిణ కాశీ శ్రీ సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధికి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది గజ్జెల బిక్షపతి శ్రీ వాణి దంపతుల కుమార్తె శ్రీలేఖ ఆలయ అభివృద్ధికి రూ.18 వేలు విరాళం అందజేశారు. అనంతరం ఆలయ ఈవో శ్రీధర్ విరాళం అందజేసిన భక్తులను శాలువాతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, న్యాయవాది కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పుట్టినరోజు నాడు రక్తదానం

నవతెలంగాణ-కామారెడ్డి

తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తం అవసరమని తెలియజేయగాని వెంటనే స్పందించి తన జన్మదినం సందర్భంగా ఐవిఎఫ్ సభ్యులు కాపర్తి నాగరాజు తలసేమియా సికిల్ సెల్ సొసైటీలో సోమవారం రక్తదానం చేసినట్టు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 20,000 మంది పైగా ఉన్నారని ప్రతి చిన్నారికి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారుల కోసం రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన కాపర్తి నాగరాజుకు ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

జరిగిన అభివృద్ధిని వివరించండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-గాంధారి

కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు చేసినటువంటి అభివృద్ధి పనులు కార్యకర్తలతో చర్చించి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని నాయకులు ప్రజలకు వివరించాలని నాయకులు తెలిపారు. గాంధారి మండలంలోని బూర్గుల్ ఎంపీటీసీ పరిధిలోగల సోమ్లా నాయక్ తండా పంతులు నాయక్ తండాల్లో గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కామెల్లి బాలరాజ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిస గణేష్, నాయకులు నాగేశ్వరరావు, నరసన్న, మాజీ సర్పంచ్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడాకారులు సత్తా చాటాలి

- వాలీబాల్ డివిజన్ స్థాయి పోటీలు ప్రారంభించిన ఎస్ఐ సుధాకర్

నవతెలంగాణ-లింగంపేట్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటుంటున్న ఎస్ఐ సుధాకర్

అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడా కారులు తమ సత్తా చాటాలని ఎస్ఐ సుధాకర్ సూచించారు. లింగంపేట్ మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో సోమవారం ఎల్లారెడ్డి డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలను లింగంపేట్ ఎస్సై సుధాకర్ ప్రారంభిం చారు. ముస్తాపూర్ గ్రామానికి చెందిన యువజన సంఘం సభ్యులు నరేష్ మహేష్ సాయికుమార్ నరేష్‌లు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డివిజన్ స్థాయి వాలీబాల్ క్రీడలు పోటీలకు డివిజన్ పరిధిలోని ఆయా మండలాలు గ్రామాలకు చెందిన 44 జట్లు పాల్గొన్నాయి. మొదటిరోజు క్రీడల ప్రారంభోత్సవానికి లింగంపేట ఎస్సై సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. జ్యోతి ప్రజలను చేసి క్రీడల జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడాకారులతో కరచలం కలిపి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను చక్కటి వేదిక అన్నారు.

క్రీడాకారులు తమ నైపుణ్యతను చాటుకోవాలని సామరస్యంగా క్రీడలను నిర్వహించాలని ఆయన సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం స్నేహ సంబంధాలు పెరుగుతాయన్నారు. సంక్రాంతి సెలవు దినాలలో గ్రామీణ ప్రాంతంలో డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలు ఏర్పాటు చేసినందుకుగాను ఆర్గనైజర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్లు నరేష్ మహేష్ సాయికుమార్ నరేష్‌తో పాటు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలకు అడ్డుకట్ట

- ఎస్ఐ మహేందర్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్



వ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్ఐ మహేందర్

దొంగతనాల నియంత్రణకు మండల కేంద్రంలోని సిసి.కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై మహేందర్ అన్నారు. సోమవారం స్థానిక వ్యాపారుకు అవగాహన కల్పించారు. రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవ చ్చునన్నారు. అలాగే లైసెన్సు లేని, మైనార్టీ తీరని వారికి బైక్‌లు, మోటారు సైకిళ్లు ఇవ్వరాదన్నారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు దగ్గరుంచుకో వాలన్నారు. మద్యం తాగి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నా యన్నారు. ప్రతిఒక్కరూ తప్పని సరిగా లైసెన్సు పొందాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ ఎటిఎం వద్ద సీసీ కెమెరాలు ఏ విధంగా పనిచేస్తున్న అని తనిఖీలు నిర్వహించారు.

వ్యాపారంలో సేవాతత్వంతో పోటీపడాలి

- రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది మమ్మద్ మోహినమ్మద్ ఖాద్రి

నవతెలంగాణ-లింగంపేట్



రాయల్ ఎలక్ట్రికల్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్ దుకాణాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి

వ్యాపారంలో పోటీపడి మండల ప్రాంత ప్రజలకు రకాల వస్తువులు అందుబాటులో ఉంచాలని.. వ్యాపారంలో సేవా దృక్పథం అలవర్చుకోవాలని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జలమండలి మాజీ సభ్యులు మహమ్మద్ మోయినమ్మద్ ఖాద్రి అన్నారు. సోమవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఖాదిరి కాంప్లెక్స్‌లో రాయల్ ఎలక్ట్రికల్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్ దుకాణ సముదాయాన్ని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపేట్ మండలంలోని మారుమూల ప్రాంత గ్రామాలు అధికంగా ఉన్నాయని ఆయన అన్నారు. సామాన్యులకు అన్ని వర్గాల ప్రజలకు అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంచాలన్నారు. వ్యాపారంలో పోటీ పడాలని ఆయన వారికి సూచించారు. కామారెడ్డి నిజామాబాద్ హైదరాబాద్ ఇతర ప్రాంతాలకు ఇంటి నిర్మాణానికితో పాటు ఇతర అవసరాలకు ఉపయోగపడే పరికరాలను అందుబాటులో ఉంచాలని ఆయన అన్నారు. వస్తువులు అందుబాటులో సరైన ధరలకు ఉన్నట్లయితే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు అన్నారు. అందుకు తగ్గట్టు వస్తువులను ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జావేద్ వాహబ్ ఖుద్దూస్ ఖయ్యాం, గులాం షాదుల్లా, నయీం, మోహిద్, అమీద్, జునీద్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు తదితరులు గ్రామస్తులు వ్యాపారులు పాల్గొన్నారు.

వైభవంగా గోదాదేవి రంగనాయకుల కల్యాణం

నవతెలంగాణ-కామారెడ్డి/దోమకొండ/కామారెడ్డి (బీబీపేట్)

మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రతంలో భాగంగా చివరి రోజైనా సోమవారం భోగి పండగ సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి గ్రామదేవాలయంలో గోదా రంగనాయకుల కల్యాణం అత్యంత వైభవముగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం మహిళలు గోదా అమ్మవారికి ఒడి బియ్యాలు సమర్పించుకొని మంగళ హారతులతో వేడుకున్నారు. అనంతరం భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీధర్ రావు, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్, ఆలయ అర్చకులు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని లక్ష్మి నారాయణ ఆలయంలో గోదాదేవి రంగ నాయకాల కళ్యాణం వేడుకలు ఆలయం కమిటీ అధ్యక్షులు పూర్ర బాపురెడ్డి, కమిటీ సభ్యులు, భక్తులు, నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ తీర్మల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంత రెడ్డి, మాజీ సర్పంచ్ అంజలి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శారద నాగరాజు, లక్ష్మి నారాయణ ఆళయ కమిటీ, డైరెక్టర్‌లు గాజులపల్లి శేఖర్ రెడ్డి, నగురం నర్సింలు, గాయిత్రి, నాయకులు నర్సారెడ్డి అబ్రబోయిన స్వామి, సిద్దారెడ్డి,ఈఓ ప్రభు,అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి (బీబీపేట్) : బిబిపేట మండల కేంద్రంలో సోమవారం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో" శ్రీ గోదాదేవి రంగనాయకులు కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామివారి కళ్యాణం తిలకించి, తీర్థ ప్రసాదాలు తీసుకుని వెళ్లారు. ఈ కార్యక్రమంలో బాసట్టి నాగేశ్వర్ తో పాటు గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



దోమకొండలో...

భోగి మంటలతో సంక్రాతి ప్రారంభం



పోతంగల్‌లో...

నవతెలంగాణ-పోతంగల్/తాడ్వాయి

మండలంలో అన్ని గ్రామాలలో సంక్రాంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి. సోమవారం తెల్లవారు జామునే గల్లీలలో జనం గుమిగూడి, భోగి మంటలు వేసి, ఆడిపాడారు. భోగభాగ్యాలతో అందరూ, జీవనం సుఖంగా గడపాలని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అందరు సెలవులలో ఇండ్లకు చేరుకోవడం వల్ల, పల్లెల్లో ఇండ్లన్ని పిల్లల కొలహాలంగా మారాయి. పిండివంటల సువాసనతో, పిల్లల రాకతో సందడిగా మారాయని చెప్పవచ్చు. ఇదేవిదంగా సంక్రాతి, కనుమ రోజు వరకు, పండుగ వాతావరణం కొనసాగుతుందనవచ్చు.

తాడ్వాయి : మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం భోగి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. పల్లె వాకిట్లో మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. పలువురు మహిళలు తమ చిన్నారులపై భోగి పండ్లు వేసి ఆశీర్వదించారు. మరోవైపు గ్రామాల్లో సంక్రాంతి పండుగకు వచ్చిన యువకులు క్రికెట్, కబడ్డీ, పోటీలు నిర్వహిస్తున్నారు. చిన్నారులు పతంగులతో సంబరాలు నిర్వహించుకుంటున్నారు. కొత్త అల్లుల్ల రాక, బంధువుల రాకతో పిండి వంటలు గుమగుమలాడాయి.

మంద జగన్నాథంకు కన్నీటి వీడ్కోలు

నవతెలంగాణ-సదాశివనగర్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మంద జగన్నాథంకు కన్నీటి వీడ్కోలు పలికినట్టు తెలంగాణ ఉద్యమ నాయకుడు బంటు భూమేష్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటులో నినదించిన గొంతుక బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళిత జాతి ముద్దుబిడ్డ మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాధకు సోమవారం కన్నీటి నివాళులు అర్పించినట్టు తెలిపారు.

సేవకు కులమతాలు అడ్డురావు

- ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేసిన
- రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది మొహమ్మద్ మోయినమ్మద్ ఖాద్రి

నవతెలంగాణ-లింగంపేట్

సేవ చేయడానికి కులము మతము అడ్డురాదని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది మాజీ జలమండలి మాజీ సభ్యులు మొహమ్మద్ మోయినమ్మద్ ఖాద్రి అన్నారు. నల్లమడుగు పెద్ద తండాకు చెందిన గిరిజనులు వారి ఆరాధ దైవమైన సేవాలాల్ జగదాంబ ఆలయాల నిర్మాణానికి తన వంతు స్వయంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లక్ష రూపాయల విరాళాన్ని గిరిజనులకు అందజేశారు. కులమతాల తేడా లేకుండా ఆలయాలకు, మసీదులకు గిరిజనులకు అన్ని వర్గాల ప్రజలకు విరాళాలు ఇస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ ఈశ్వర్ సర్దార్ డక్య ఆలయ కమిటీ నిర్వాహకులు గిరిజనలు ఉన్నారు.

బోర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్



బోర్ వేయించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

పట్టణంలోని 24వ వార్డులో నీటి సమస్య ఉందని కౌన్సిలర్.. తన దృష్టికి తీసుకురావడంతో షబ్బీర్‌అలీ సహకారంతో బోర్ వేయించినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలోని నీటి సమస్య తీర్చడానికి తమ వంతు కృషి చేస్తున్నట్టు తెలిపారు. మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చెట్లను పెంచడం వల్ల పర్యావరణాన్ని కాలుష్యం కాకుండా నివారించవచ్చని తెలిపారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని, పరిసరాలు నీటిగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలోని వార్డు కౌన్సిలర్, ఇల్లందుల లతా వేణు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలకు ప్రాధాన్యత నివ్వాలి

నవతెలంగాణ-తాడ్వాయి

యువత క్రీడలకు ప్రాధాన్యతనివ్వాలని సిడిసి మాజీ చైర్మన్ మద్ది మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జరిగిన మెట్టు చిన్నస్వామి స్మారక ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం యువతీ యువకులు క్రీడలకు ప్రాధాన్యత నిచ్చినట్లయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే ఉద్యోగాల్లో ప్రాధాన్యతని స్తారన్నారు. ఈ పోటీల్లో ఎనిమిది జట్లు పాల్గొన్నాయని, మంగళవారం ముగింపు కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు మెట్టు రాము తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారు సంజీవ్, మాజీ మండల ఉపాధ్యక్షులు ముదాం నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగం రాజు, నేతాజీ యూత్ అధ్యక్షులు పంబ లసతీష్, సురుకంటి అనీల్ రెడ్డి, గుట్టకా డిస్వామి రెడ్డి, నవీన్ రావు, ముదాం యాదగిరి, పుల్లూ రిసంజీవ్, డి.నరేష్‌రెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నేడు శివరావు షెట్కార్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-పిట్లం

స్వతంత్ర సమయోధులు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే దివంగత శివరావు షెట్కార్ స్మారక టోర్నమెంట్‌ను మండల కేంద్రంలోని బ్రమ్మగారి గుడి ఎదురుగా గల ఖాళీస్థలంలో నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండల కిషన్ సెల్ ఉపాధ్యక్షులు, వివేకనంద పాఠశాల కస్పాండెంట్ ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నేడు జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ షెట్కార్, జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, నారాయణ ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి చేతుల మీదుగా క్రీడాపోటీలను ప్రారంభించ నున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మారక క్రికెట్ టవర్నమెంట్‌ను విజయవంతం చేయుటకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు అధికా సంఖ్యలో పాల్గొనాలని కోరారు. గెలుపొందిన వారికిగాను విన్నర్ ప్రైజ్ రూ.51వేలు, మెమోంటో, రన్నర్ ప్రైజుకు గాను రూ.25వేలు, మెమోంటో అందజేయనున్నట్టు తెలిపారు.

తాగునీటి సమస్య తీర్చేందుకు బోరు



నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు బోరు మోటర్ ను ప్రారంభించారు. గ్రామంలో తాగు నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో గ్రామస్తులు మండల కాంగ్రెస్ నాయకుల దృష్టికి తాగునీటి సమస్యను పరిష్కరించాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మండల కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్‌రావు దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించి బోరు తవ్వించి మోటర్ ఏర్పాటు చేయాలని అందుకు ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్టు తెలిపారు. వెంటనే బోరు తవ్వకం ప్రారంభించి మోటర్‌ను బిగించారు. సోమవారం బోరు మోటర్ ప్రారంభించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ జెడ్పిటిసి సామెల్ తోపాటు శ్రీనివాస్‌రెడ్డి మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
మంగళవారం | జనవరి 14, 2025 | www.navatelangana.com

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా యువరైతు పురస్కారం అందజేత



నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ఉత్తమ యువ రైతు పురస్కారం మండలంలోని పచ్చల నడుకుడ గ్రామానికి చెందిన కచ్చాకాయల శ్రావణ్ పటేల్ సోమవారం అందుకున్నారు. జూబ్లీహిల్స్ రూట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిన గ్రాండ్ యువ రైతు అవార్డు కార్యక్రమంలో కచ్చకాయల శ్రావణ్ పటేల్ ప్రొఫెసర్ కోదండరామ్ నుంచి ఉత్తమ యువ రైతు అవార్డును అందుకున్నారు. సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని అందుకున్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.. యువ రైతులు సంఘటితమై కొత్త రకపు వ్యవసాయాన్ని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యువరైతు అవార్డు అందుకున్న శ్రావణ్ పటేల్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చికిత్స కోసం ఎల్‌ఓసీ అందించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-మెండోరా

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి రెండు లక్షల రూపాయలు భరోసా ఎల్‌ఓసీని బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. మెండోర మండలం కొడిచెర్ల గ్రామానికి చెందిన ఎం.దశరథ్ న్యూరో చికిత్స అవసరమై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఎమ్మెల్యే వెంటనే స్పందించి మెరుగైన చికిత్స కోసం రూ.2 లక్షల ఎల్‌ఓసిని మంజూరు చేయించి ఎల్‌ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు బాల్కొండ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు మాట్లాడుతూ.. నిరుపేదలమైన తమకు మెరుగైన వైద్య చికిత్స కొరకు రెండు లక్షల రూపాయల ఎల్‌ఓసి మంజూరు చేశారని ప్రశాంత్ రెడ్డి మేలు మర్చిపోలేమని జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, మండలాధ్యక్షులు శేఖర్ రెడ్డి, మెండోర మాజీ వైస్ ఎంపిపి రవీందర్‌గౌడ్, కోడిచెర్ల గ్రామ శాఖ అధ్యకులు దేవేంధర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంగారెడ్డి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన యువతికి సన్మానం



మౌనికను సన్మానించిన కాలనీ వాసులు

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణానికి చెందిన ప్రయివేటు కళాశాల ప్రిన్సిపాల్ అప్పలనాయుడు కూతురు అయిన మౌనిక టీజీపీఎస్సీ పరీక్షలో అర్హత సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. దాంతో సోమవారం రుద్ర గ్రీన్ ల్యాండ్ కాలనీ వాసులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో గోల్డ్ మెడల్



ట్రోఫీతో కీర్తన

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని ఓడ్యాట ్పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన ఆలిండియా నేషనల్ సాఫ్ట్‌బాల్‌లో జాతీయస్థా యిలో గోల్డ్ మెడల్ సాధించి నందుకు గానూ గ్రామస్తులు ఆదివారం కీర్తనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన ఓడ్యాట్‌పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన చదువుతో పాటు క్రీడలలో రాణిస్తూ విజయాలు సాధించడం.. గ్రామానికి మంచి పేరు తెచ్చిన కీర్తనను గ్రామ ప్రజలు అభినందించారు. ఇంకా అనేక విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి తినిపించారు. ఈ కార్యక్రమంలో కీర్తన తల్లిదండ్రులు దుడ్డు సవిత, గంగాధర్, గ్రామ మాజీ సర్పంచ్ రమడోల్ల ప్రవీణ్, సత్యం, దుకాణం మోహన్, చింతల మోహన్, ఇందూర్ వడ్డెన్న, అంబేద్కర్ అధ్యక్షులు పంగర చిరంజీవి, రమేష్, వినయ్, సుధన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కోమలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఇమ్మడి గోపి ఎన్నిక



నియమకపత్రాన్ని అందుకుంటున్న ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో అఖిలభారత కోలి సమాజ్ జాతీయ అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు వీరేంద్ర కశ్యప్ కోలి అధ్యక్షతన ఆదివారం జరిగిన అఖిల భారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సమావేశంలో ధర్పల్లి మాజీ ఎంపీపీ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్‌వాయి మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి గోపి ముదిరాజ్‌ను జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నియామకపత్రాన్ని జాతీయ అధ్యక్షులు వీరేంద్ర కశప్, కార్యనిర్వాహక అధ్యక్షులు రొటాం భూపతి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లయన్ హనుమంతు ముదిరాజ్ సమక్షంలో అందజేశారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సుమారు పదిమంది ప్రతినిధులు హాజరుకాగా.. తెలంగాణ రాష్ట్రంలో, జిల్లాలో ముదిరాజుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఇమ్మడి గోపి ముదిరాజును కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ పేర్లతో పిలువబడుతున్న కోలి సామాజిక వర్గాన్ని ఏకం చేయడమే లక్ష్యంగా అందరినీ ఒకే వేదిక మీదికి తీసుకొచ్చి రాజకీయాలకతీతంగా సంఘాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన అఖిల భారత కోలీ సమాజ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోటం భూపతి ముదిరాజ్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కోలి సమాజ్ అధ్యక్షులు లయన్ కె.హనుమంతరావు ముదిరాజ్ షాద్‌నగర్ కాంటెస్ట్ ఎమ్మెల్యే బాబయ్య ముదిరాజ్, డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్, ఇమ్మడి గోపి ముదిరాజ్, రావుల రాజేందర్ ముదిరాజ్, సలేంద్ర శివయ్య ముది రాజ్, వన్నబోయిన చిన్నయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా కన్నేపల్లి ప్రసాద్



మండలాధ్యక్షుడిని సన్మానించిన పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

బీజేపీ నూతన మండలాధ్యక్షుడిగా కన్నెపల్లి ప్రసాద్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను బిజెపి పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు బట్టి దత్తాద్రి గౌడ్ సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కుంట శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పల్లకి సేవ

- పాల్గొన్న గ్రామస్తులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని దేవర తోటలో గల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి పల్లకి సేవలో గ్రామస్తులు పాల్గొని స్వామి ఆశీస్సులు పొందారు. పౌర్ణమి సందర్భంగా గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



బోధన్: రుద్ర గ్రీన్ ల్యాండ్‌లో భోగి మంటలు వేస్తున్న కాలనీవాసులు





డిచ్‌పల్లి: 7వ బెటాలియన్‌లో భోగి వేడుకలు

ఘనంగా భోగి వేడుకలు

- ముగ్గులు వేసిన యువతులు, మహిళలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : భోగి పండుగ సందర్భంగా ఆచన్‌పల్లిలోని రుద్ర గ్రీన్ ల్యాండ్స్ కమ్యూనిటీలో సోమవారం కాలనీవాసులు వేకువ జామున భోగి మంటలు వేసి భోగి సంబరాలు జరుపుకున్నారు. మహిళలు, పిల్లలు నృత్యాలు చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ప్రెసిడెంట్ బీర్కూర్ శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నాగార్జున్‌గౌడ్, సభ్యులు జగ్గారావు, లక్ష్మణ్, హనుమంతరావు, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, గంగాధర్ పటేల్, హన్మంత్‌రెడ్డి, రాంరెడ్డి, నాయిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

బెటాలియన్‌లో..

డిచ్‌పల్లి : సంక్రాంతి పండుగలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఉదయం వేకువ జామున కమాండెంట్ పి.సత్యనారాయణ చేతుల మీదుగా సంక్రాంతి సంబురాలు ప్రారంభయ్యాయి. సోమవారం భోగి వేడుకలను ప్రజలు వైభవంగా జరుపుకుంటున్నారు. తెల్లవారు జామున భోగి మంటలు వేశారు. పిల్లలు, పెద్దలు, మహిళలు భోగి మంటల చుట్టూ పాడుతూ, డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. మరోవైపు ఉదయాన్నే ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు తమ ఇండ్ల ముందు అందమైన రంగవల్లులను తీర్చిదిద్దారు. గాలి పటాలను ఎగురవేస్తూ యువకులు, పిల్లలు ఇలా పల్లెల్లో సంక్రాంతి శోభ ఉట్టిపడే విధంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన భోగిమంటల కార్యక్రమాల్లో మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ దంపతులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో భోగిమంటల కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, దేవాలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెండు ముక్కలైన మృతదేహం

- జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

నవతెలంగాణ-బాల్కొండ



బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ శ్రీరాంపూర్ గ్రామాల మధ్య జాతీయ రహదారి 44పై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బత్తుల శ్రీనివాస్ (32) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాలలోకి వెళ్తే ఒంగోలు జిల్లా, కొండేపు మండలం, ధర్మారం గ్రామానికి చెందిన బత్తుల శ్రీనివాస్ గత పది సంవత్సరాల క్రితం నిర్మల్ జిల్లా సోన్ మండలం బొప్పారం గ్రామంలో మేస్త్రి పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై తన సమీప బంధువును పెర్కిట్‌లో వదిలేసి తిరిగి వస్తుండగా జాతీయ రహదారి 44 శ్రీరాంపూర్-చిట్టాపూర్ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీనివాస్ భార్య ఇటీవలే మృతిచెందింది. ఈ రోడ్డు ప్రమాదంతో ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



రోడ్డు ప్రమాదం వద్ద గుమిగూడిన జనం



ప్రమాదానికి కారణమైన కంటెయినర్

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి

- మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న మాదిగ సంఘాల నాయకులు

నవతెలంగాణ-భీంగల్ రూరల్

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని మాదిగ సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం సీనియర్ నాయకులు మాట్లాడారు. 30 సంవత్సరాల పోరాటానికి ముగింపు త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుభవార్త వస్తుందని మాదిగ జాతి విశ్వాసంతో ఎదురు చూస్తుందన్నారు. రిజర్వేషన్ ఏ, బి, సి, డి వర్గీకరణ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మండల మాదిగ దండోరా జెఎసి అధ్యక్షులు గడాల ప్రసాద్, నరసయ్య యెూనా, రతన్‌రాజ్ రాజేందర్, జనార్ధన్, రాజేందర్, కృష్ణ, రాజేష్, సంతోష్, నరేష్, శీను, సీనియర్ దళిత జాతి నాయకులు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థిని విద్యార్థులు, డప్పు కళా బృందాలు అందరూ పాల్గొన్నారు.

పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-మాక్లూర్

పట్టణాలకు గ్రామాలకు మధ్య గల దూరాన్ని తగ్గించడానికి అనేక మార్గాలుంటాయి. త్వరగా నగరాలకు చేరుకోవడానికి పలు బైపాస్ రోడ్లను ప్రజలు వెతుకుతుంటారు. మండలంలోని కృష్ణనగర్ సమీపంలో గల పెద్ద వాగుపై బ్రిడ్జి నిర్మిస్తే కలపల్లి క్యాంప్ మీదుగా నిజామాబాద్ నగరానికి పలు గ్రామాలైన కృష్ణానగర్, మాక్లూర్, శాంతినగర్, ముల్లంగి, బొంకన్‌పల్లి, గొట్టుముక్కల లాంటి పలు గ్రామాలకు దగ్గరవుతుందని, ట్రాఫిక్ సమస్య కూడా ఉండదని ప్రజలు అనుకుంటున్నారు. అదేవిధంగా బోర్గం గ్రామంలో రోడ్డు ఇరుకుగా ఉందని, మూలమలుపులతో స్పీడ్ బ్రేకర్లతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలుపుతున్నారు. ఈ బ్రిడ్జి మీదుగా సుజిత్ ఫ్యాక్టరీ, కాలూరు, దుబ్బ, తారక్‌నగర్ రోడ్ల మీదుగా నిజామాబాద్ వెళ్లేందుకు అనువుగా ఉంటుందని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్నారు.

దూరం తగ్గుతుంది



పెద్దవాగుపై కలపల్లి క్యాంప్ మీదుగా బ్రిడ్జి నిర్మిస్తే నిజామాబాద్ వెళ్లేందుకు దూరం తగ్గుతుంది. అదేవిధంగా ట్రాఫిక్ సమస్య ఉండదు. కాబట్టి బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులను, అధికారులకు కోరుతున్నాం.

– ప్రమోద్, బొంకన్‌పల్లి గ్రామ వాసి.



పెద్దవాగు

సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న మహిళలు

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

భోగి పండుగ సందర్భంగా మండలంలోని పచ్చల నడ్కుడ హైస్కూల్ యందు సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా కాంగ్రెస్ మహిళా మండలాధ్యక్షురాలు స్వరూప ఇంద్రగౌడ్, కాంగ్రెస్ మహిళా మాజీ అధ్యక్షురాలు పాకాల వాని దామోదర్ గౌడ్ పాల్గొనగా, మొత్తం 45 మంది అభ్యర్థులు ముగ్గులు వేశారు. ఇందులో మొదటి బహుమతిని రాపెల్లి సౌమ్య గెలుచుకున్నారు. రెండవ బహుమతిని నూనె రేణుక గెలుచుకున్నారు. మూడో బహుమతిని లక్కిడి ప్రవళిక ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికీ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రతి ఒక్క మహిళ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుడాల మోహన్, కిషన్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ టక్కరి గంగాధర్, మండల భోజన్న, హలీం, నెహ్రూ, గంగారెడ్డి, రజనీకాంత్, మోహన్, కృపాల్, చిన్న ముత్తెన్న కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్, సీఎం కప్ సీనియర్ క్రీడాకారులకు సన్మానం



క్రీడాకారులను సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జాతీయ సాఫ్ట్‌బాల్ అండర్ 17, సీఎం కప్ సీనియర్ బంగారు పతక క్రీడాకారులను మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన విద్యార్థినిలను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. మండలంలోని తొర్లికొండ గ్రామంలో స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్‌బాల్ అండర్ 17 పోటీలలో కాంస్య పతకం సాధించిన తొర్లికొండ పాఠశాల విద్యార్థిని సాంబార్ నిత్యశ్రీ, సీఎం కప్ సీనియర్ బంగారు పథకం నగదు బహుమతి అందుకున్న చిక్కాల శ్రీవర్షిణి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కనక రవి, కుమార్, బ్రాహ్మణపల్లి సింగిల్ విండో చైర్మన్ నర్సారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఉత్తకం శ్రీనివాస్, తజ్జోదిన్, రాకేష్, వినోద్, నల్లా గంగారెడ్డి, సాయిరెడ్డి, రాజేష్ ఖన్నా, కైలాష్, జై.గంగారాం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్ పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

నందిపేట్ మండలంలోని ఖుదావన్‌పూర్ గ్రామంలో గల శ్రీ గోదా రంఘనాథ కళ్యాణం మహోత్సవ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నవీన్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

- విజేతలకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని పద్మశాలి విజయ సంఘం ఫంక్షన్ హాల్ ఆవరణలో సోమవారం సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల పద్మశాలి మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పద్మశాలి ఆడపడుచులు పెద్దఎత్తున ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు రంగురంగులతో అందమైన ముగ్గుల్ని వేశారు. ముగ్గులను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు విజేతలను నిర్ణయించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతిని కోనాపూర్ గ్రామానికి చెందిన జక్కని వీణ, రెండవ బహుమతిని ఉప్లూర్ గ్రామానికి చెందిన జిందం జ్యోతి గెలుపొందారు. మూడవ బహుమతిని నాగపూర్ గ్రామానికి చెందిన బొడ్డు పావని, నాలుగో బహుమతిని కమ్మర్‌పల్లికి చెందిన జోగా రూప గెలుపొందారు. విజేతలకు దాతల ఆర్థిక సహాయంతో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చింత తిరుపతి, మండల ఉపాధ్యక్షులు రాజుల కృష్ణమురళి, గురుడు శ్రీకంఠం, మండల కోశాధికారి పోతు ధరణి కుమార్, కమ్మర్‌పల్లి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింత హనుమంతు, వివిధ గ్రామాల అధ్యక్షులు, పద్మశాలి ఆడపడుచులు, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

రెంజల్‌లో మంచు దుప్పటి


పంట పొలాలపై కమ్ముకున్న పొగమంచు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో సోమవారం ఉదయం మంచు దుప్పటి పరుచుకుంది. తెల్లవారుజామున తీవ్రమైన మంచు ఏర్పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడంతో నెమ్మదిగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక పంట పొలాల్లోనైతే మంచు పొగలా ఏర్పడటంతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. అప్పుడప్పుడే ఉదయిస్తున్న సూర్యుడి ప్రతిబింబం పలువురిని ఆకర్షించింది.

మాజీ ఎంపీ డా.మంద జగన్నాథంకు ఘన నివాళి


నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

మాజీ ఎంపీ డా.మంద జగన్నాథాన్ని కోల్పోవడం మాదిగ జాతికి తీరని లోటని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా కమిటీ నాయకులు తెలిపారు. సోమవారం నగరంలోని ఓల్డ్ అంబేద్కర్ భవన్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, నాయకులు మాట్లాడుతూ.. మాదిగల హక్కుల కోసం నిత్యం పోరాడిన నాయకుడు మంద జగన్నాథమని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి, మంద కృష్ణ మాదిగకి అన్ని రకాలుగా అండగా ఉన్న నాయకుడని కొనియాడారు. ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు సరికెలా పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ, ఎంఈఎఫ్ నాయకులు తెడ్డు గంగారాం, మహేష్, గంగాధర్, కేశాపురం రమేష్ పాల్గొన్నారు.



కల్లు పంచాయితీ

కల్తీకల్లు విక్రయంపై పోటీపడుతున్న రెండు గ్రూపులు

డిపో నిర్వహణపై తారాస్థాయికి చేరిన పంచాయితీ

చేసేదే కల్తీకల్లు వ్యాపారం. దానికోసం రెండు వర్గాలుగా విడిపోయారు గీత కార్మికులు. తామంటే తామే కల్లు విక్రయిస్తామని పోటీపడుతున్నారు. ఈ కల్లు పంచాయితీ చిలికిచిలికి పెద్దదై.. తారాస్థాయికి చేరింది. జిల్లాలోనే ఈ కల్లు పంచాయితీ తీవ్ర చర్చకు దారితీసింది.



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని హొన్నాజీపేట్ గ్రామంలో ఉన్నది 41 కుటుంబాలు. ఇందులో మోపు కట్టుకొని చెట్లు ఎక్కేది 19 మంది అంటే (19 కుటుంబాలు) మిగతా కుటుంబాలు ఒక వర్గంగా విడిపోయి, ఇందులో కొందరు కల్తీ కళ్ళ నిర్వహణపై ఏకమై రెండు వర్గాలుగా విడిపోయి, గ్రామములో తాము డిపో నిర్వహిస్తామని ఒక వర్గం పట్టు పడితే.. లేదు తామే డిపో నిర్వహిస్తామని మరో వర్గం పట్టు పట్టి భీష్మించుకుని కూర్చుంది. దీంతో ఈ పంచాయితీ ఒకవర్గం ద్వారా ఏకంగా టీపీసీసీ వరకు వెళ్లినట్టు తెలుస్తోంది.

గ్రామంలో గత మూడు సంవత్సరాలుగా ఒకవర్గం వారు గ్రామాభివృద్ధికి రూ.2 లక్షలు చెల్లిస్తూ రెండు దుకాణాలు కొనసాగించేవారు. ఈ సంవత్సరం మరో దుకాణం నిర్వహించేందుకు ఒకరు ముందుకు రావడంతో చిన్న గొడవ చిలికిచిలికి పెద్దదైనట్లు తెలుస్తోంది. అదనంగా మరో షాపు రావడంతో గ్రామాభివృద్ధికి రూ.5 లక్షలు ఇచ్చి తామే నిర్వహిస్తామని ఓ వర్గం వారు వీడీసీకి తెలుపగా.. మేమే నిర్వహిస్తామని మరో వర్గం వీడీసీ దృష్టికి తెచ్చింది. అందరూ ఒకేచోట విక్రయించుకోవాలని, గొడవలు వద్దని వీడీసీ సూచించింది. సదరు విడిసి నిర్ణయాన్ని ఒక వర్గం అంగీకరించినా.. మరోవర్గం ఒప్పుకోవడం లేదు. దీంతో ఒకవర్గం ఏకంగా గుల్బారంలో అధిక మోతాదులో అల్ప్రాజోలం వాడటంతో ప్రజా ఆరోగ్యం చెడిపోతుందని, ఇప్పటికే వారు అందిస్తున్న అల్ప్రాజోలం ప్రజలకు అలవాటు పడి ఇబ్బందులకు గురవుతున్నారని, ఇటీవల గుల్బారానికి బానిసైన వ్యక్తి మత్తులో డ్రైనేజి వద్ద కిందపడి ప్రాణాలు కోల్పోవడాన్ని గ్రహించి, అధికశాతం అల్ప్రాజోలం ఉన్న సదరు వ్యక్తి వద్ద ఎవ్వరూ గుల్బారం సేవించరాదని విడిసి సభ్యులు, కుల సంఘాల పెద్దలకు తెలిపినట్లు తెలిసింది. దీంతో తమ కల్తీ కళ్ళు అమ్మకాలు జరిగేది ఎలా అంటూ సదరు వ్యాపారాలు విడిసీపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇందులో భాగంగానే ఆదివారం గ్రామంలోని బెల్టు షాపును పోలీసులు మూసివేయించారని, సోమవారం ఆబ్కారీ అధికారులు ఒక వర్గం సభ్యులను వెంట పెట్టుకొని వచ్చి మరీ తమ కల్లు దుకాణాన్ని సీజ్ చేసినట్లు దుకాణ నిర్వాహకుడు తెలిపారు.

గ్రామంలోని ఒకే సంఘం వారు తమ వ్యాపారం కోసం పంతాలకు పోయి ఒకరిపై ఒకరు దూషించుకోవడంతో గొడవ కాస్తా.. పెద్దదైంది. వీరందరూ ఒకే రాజకీయ పార్టీలో ఉంటూ తమకు తెలియని వారు లేరా.. తాము వెళ్ళతాం.. అంటూ ఒకరిపై ఒకరు పంతాలకు వెళ్తున్నారు.

పనులు కేటాయించినా ఛార్జ్‌షీట్ ఇవ్వలే

- బడాపహాడ్‌కు సుమారు రూ.50 లక్షలు నష్టం వాటిల్లినట్టు పలువురు ఆరోపణ



నవతెలంగాణ-వర్ని

ఈ ఏటా పెద్దగుట్ట (బడాపహాడ్) సయ్యద్ షాదుల హుసేన్ బాబా దర్గా వద్ద మూడు రోజుల ఉర్సు ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ ఉర్సు ఉత్సావాలకు భారీ అధిక సంఖ్యలో పలు రాష్ట్రాల నుంచి సందర్శకులు వస్తుంటారు. సంక్రాంతి సెలవులతో వచ్చే వారి సంఖ్య పెరిగింది. దర్గాకి లాభం అనేది కాంట్రాక్టర్ల నుంచి వక్ఫ్ బోర్డుకు వస్తుంది. ఉర్సు ఉత్సాహల సమయంలో భక్తులు అధికంగా కానుకలు కూడా చెల్లిస్తారు. ఉర్సు ఉత్సావాలల్లో భక్తులకు కాంట్రాక్టర్లు ఉంటే మౌలిక వసతులు కల్పిస్తారు. దీనితో భక్తుల కానుకలు పెరిగే ఆస్కారం ఉండేది. టెండర్ పలికిన చాలా రోజులైనా వక్ఫ్ బోర్డు అధికారులు కాంట్రాక్టర్లలకు ఛార్జ్‌షీట్ ఇవ్వలేదు. దీనితో షాపింగ్ మాల్స్, ప్రవేట్ వ్యక్తుల గదుల నుంచి వచ్చే ఆదాయం నీరుకారినట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.


దర్గా ఆదాయం సుమారు రూ.50 లక్షలు తగ్గింది

ఉర్సు ఉత్సాహలకు వచ్చే భక్తులకు మౌలిక వసతులు కల్పించడానికి రూ.16 లక్షలు మంజూరు అయ్యాయి. ఇలా ప్రతి ఏటా ఖర్చులు పెరుగుతాయి. ఖర్చులను లాభంగా మార్చాలంటే కాంట్రాక్టర్లు చేతిలో ఉంటే వక్ఫ్ బోర్డుకు ఆదాయం చేకూరుతుంది. కానీ వక్ బోర్డు అధికారులే స్వయంగా దగ్గర ఉండే చూచే పరిస్థితి లేకపోగా, ఆదివారం సెలవు దినంగా ఉండటంతో అటు వక్ఫ్ బోర్డు కానీ, ఇటు కాంట్రాక్టర్లలకు కానీ వచ్చే లాభం నష్టంగా మారింది. దీనితో వక్ఫ్ బోర్డుకు, కాంట్రాక్టర్‌లకు నష్టమే చేకూరి ప్రవేట్ వ్యక్తులకు వక్ఫ్ బోర్డు అధికారులు ఛాన్స్ ఇచ్చినట్లు ఉందని భక్తుల, ప్రజల, నుంచి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని గౌరారం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు చెందిన వాచారి బుద్దెవ్వ, గోగుల నర్సయ్య ఒకే గ్రామంలో సోమవారం మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ధర్పల్లి మాజీ ఎంపీపీ, ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ కార్యవర్గ సభ్యులు ఇమ్మడి గోపి ముదిరాజ్ ఆధ్వర్యంలో గౌరారం తాజా మాజీ సర్పంచ్ ఇమ్మడి లక్ష్మీ ఒక్కొక కుటుంబానికి తనవంతుగా అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, అధైర్యపడవద్దని, కొండంత భరోసా కల్పించారు. కార్యక్రమంలో బొల్లారం చిన్న గంగారాం, పళ్ళికొండ నరేష్, తోగారి సాయిలు, కుమ్మరి దేవదాస్, ముద్దంగుల రాజమల్లు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

అవసరం మేరకే యూరియా వాడండి



- అధిక దిగుబడి సాధించండి
- మండల వ్యవసాయాధికారిణి దేవిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

అవసరం మేరకు మాత్రమే యూరియా వాడాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి దేవిక అన్నారు. రైతులు వరి నాట్లు వేస్తున్న నేపథ్యంలో వరి పైరుకు యూరియాను ఎలా వాడాలనే అంశాలను ఆమె వివరించారు.

నవతెలంగాణ : అసలు యూరియాలో ఏముంది ఎలా పనిచేస్తుంది?

ఏవో: యూరియా 46శాతం నత్రజని కలిగి అత్యంత శక్తివంతమైన ఎరువు తెల్లని గుళికల రూపంలో ఉన్న ఈ ఎరువు వెదజల్లుటకు అనుకూలంగా ఉంటుంది. తేలికగా నీటిలో కరిగి మొక్కకు అందుబాటులోకి మారుతుంది.

నవతెలంగాణ : విచక్షణ రహితంగా యూరియా వాడితే ఏమవుతుంది?

ఏవో: యూరియా తేలికగా నీటిలో కరుగుతుంది. గాలిలో కలిసిపోతుంది. కనుక గాలి నీరు కాలుష్యం చివరకు తల్లి పాలు కాలుష్యమయ్యే అవకాశం ఉంది. ధాన్యపు పైర్లు విపరీతంగా పెరిగి పడిపోవడం, పూత ఆలస్యంగా వచ్చి పంట కాలం పెరగటం, తాలు గింజలు ఏర్పడుతాయి. బెల్లం దగ్గరకు చీమలు చేరినట్లు అధికంగా యూరియా వాడిన పంట చేల దగ్గరికి సులభంగా చేరుతాయి. ఆర్థిక పెట్టుబడులు పెరుగుతాయి. దిగుబడి తగ్గుతుంది.

నవతెలంగాణ : యూరియాతో ఎలా లాభం పొందాలి?

ఏవో : పైరుకు నత్రజని అవసరం మొదటి నుంచి చివరి వరకు ఉంటుంది. కాబట్టి మూడు నాలుగు దఫాలుగా యూరియా వేయాలి. యూరియా వేసేటప్పుడు తేమ ఉండేలా చూడాలి. వరినాట్లు వేసేటప్పుడు పిలక దశలో చిరు పొట్ట దశలో వేయాలి. అంతేకాదు నీరు తీసివేసి బురద పదులు మీద చల్లి 24 నుంచి 48 గంటల తర్వాత నీరు పెట్టాలి. యూరియా వేప పిండి కలిపి వేసుకుంటే నత్రజని సామర్థ్యం పెరుగుతుంది. అరికడుతుంది (50కిలోల యూరియాలో 5 కిలోల వేప పిండి కలపాలి) భూమిలో తగిన తేమ లేనప్పుడు ఎరువును వేసిన తర్వాత నీరు పెట్టడానికి పసది లేనప్పుడు సమస్యాత్మక భూములలో నత్రజని అందించడానికి సాధారణంగా అన్ని పంటల మీద పలవృక్షంల మీద రెండు నుంచి మూడుసార్లు చల్లుకోవాలి.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి
- 2లక్షల పార్టీ ప్రమాద బీమా చెక్కు అందజేత


కమ్మర్‌పల్లి : ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/మెండోరా

కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మాజీమంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని బషీరాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళ కార్యకర్త ఆకుల లావణ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా ద్వారా రూ.2లక్షల చెక్కు మంజూరు అయ్యింది. ఆ చెక్కును మంగళవారం వేల్పూర్ మండల కేంద్రంలోని తన స్వగృహంలో మృతురాలు లావణ్య భర్త ఆకుల లింగన్నకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ సభ్యత్వం కలిగిన బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తుందన్నారు. బీమా కోసం దాదాపు రూ.11 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు కార్యకర్తల కోసం చెల్లిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. బాల్కొండ నియోజక వర్గంలో సుమారు 50 వేల మంది కార్యకర్తలు సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. ఇప్ప టికీ నియోజకవర్గంలో 52మంది కార్యకర్తలకు రూ.2 లక్షల చొప్పున పార్టీ ప్రమాద బీమా చెక్కులు వారి కుటుంబాలకు అంద జేసినట్టు వివరించారు. కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యాసాయి గంగారెడ్డి, మహేష్, బాశెట్టి గంగాధర్, ప్రశాంత్, నాయిక దేవేం దర్, తిరుపతి పాల్గొన్నారు.


మెండోరా : కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

మెండోరా : నా శక్తి మేరకు మెండోర గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించిన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపం పూజలు నిర్వహించి ప్రా రంభించారు. అంతకంటే ముందుగా వెంకటేశ్వర స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, విడిసి సభ్యులు, గ్రామస్తులు ప్రశాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులకు, విడిసి సభ్యులకు, గ్రామస్తులకు భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డిసిసిబి డైరెక్టర్ నాగంపేట్ శేఖర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ మచ్చర్ల రాజరెడ్డి, మాజీ వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ నవీన్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మాచర్ల రాజరెడ్డి, ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షలు

- ఎంపీడీవో సతీష్ కుమార్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా మండలంలోని ప్రజలకు, కుటుంబ సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్టు ఎంపీడీవో సతీష్ కుమార్ పేర్కొన్నారు. 'భోగి మంటలతో మీ జీవితంలోని ప్రతి చెడు దూరమై, సంక్రాంతి సూర్యోదయంతో మీ జీవితంలో సరికొత్త ఆరంభాలు కలగాలి.' ఈ పండుగ సేద్యానికి, సంపదకు, ఆనందానికి ప్రతీకగా మిమ్మల్ని ఆశీర్వదించగలుగుతుంది. రంగవల్లులు, గోబ్బెమ్మలు, గాలి పటాలతో మీ ఇల్లు పండుగ వాతావరణంతో నిండిపోవాలి. ఈ పండుగలు మీకు చిరస్మరణీయంగా మారాలని ఆశిస్తున్నా.'నని ఎంపీడీవో తెలిపారు.

రమేష్ కార్తీక్ నాయక్‌కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం


పురస్కారం అందుకున్న కార్తీక్‌నాయక్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాన్ని మండలంలోని వివేక్ నగర్ తండా గ్రామపంచాయతీకి చెందిన రమేష్ కార్తీక్ నాయక్ అందుకున్నట్టు మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ సోమవారం తెలిపారు. భువనేశ్వరిలోని ఉత్కల్ విశ్వవిద్యాలయంలో 2024 సంవత్సరానికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాలను సాహిత్య అకాడమీ ప్రెసిడెంట్ మాధవ్ కౌశిక్ చేతుల మీదుగా విజేతలకు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం సెక్రటరీ కె.శ్రీనివాస్ రావు స్వాగతోపన్యాసంతో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా ఆంగ్ల కవి, రచయిత జెర్రీ పింటో పాల్గొన్నారు. కార్యక్రమంలో తెలుగు భాష నుంచి జక్రాన్‌పల్లి మండలం వివేక్‌నగర్ తండాకు చెందిన రమేశ్ కార్తీక్ నాయక్ తన తొలి కథల సంపుటి 'ఢావ్లో-గోర్ బంజారా కథలు' పుస్తకానికి ఈ అవార్డును అందుకున్నారు. ఈ పురస్కారం అందుకున్న తొలి గిరిజన యువకుడు (26) తెలుగు రచయిత రమేశ్. అలాగే ఆంగ్ల రచయిత్రి కె.వైశాలి తన మెమోయిర్ 'హెూంలెస్' అనే రచనకు గాను అవార్డును అందుకున్నారు.

అంగరంగ వైభవంగా గోదాదేవి కళ్యాణ మహెూత్సవం

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని జలాల్‌పూర్ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన రంగనాథ స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సోమవారం గోదాదేవి కళ్యాణ మహెూత్సవ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం స్వామి వారి పూజ, గోదాదేవి కళ్యాణం, మధ్యాహ్నం అన్న సత్రం, సాయంత్రం స్వామివారి ఊరేగింపు ఉత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్రం కో-ఆపరేటివ్ సొసైటీ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలలో వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహిళ గ్రామ సంఘం ఉపవిధులు, నిబంధనలపై శిక్షణ


శిక్షణలో పాల్గొన్న మహిళా సంఘాల సభ్యులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని అర్గుల్ గ్రామంలో మహిళా గ్రామ సంఘం ఉపవిధులు, నిబంధనవళిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్టు ఐకేపీ కమ్యూనిటీ కోఆర్డినేటర్ భాజన్న తెలిపారు. సోమవారం మండలంలోని అర్గుల్ గ్రామంలోని గ్రామ మహిళా సమైక్య సమావేశాన్ని అధ్యక్షురాలు గోక జయ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకెపి కమ్యూనిటీ కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. మహిళా గ్రామ సంఘం ఉపవిధులు నిబంధనవలిని తెలియజేశారు. తెలంగాణ పరస్పర సహకార సంఘాల చట్టం 1995 అనుసరించి పూర్తి వివరాలను తెలియజేశారు. చట్టబద్ధత సమస్త, పరంపర అధికారం, ఆశయం, ఉద్దేశము, సహకార సూత్రాలు, నిర్వచనం, కార్యక్రమాలు, సేవలు, గ్రామ మహిళా సహకార సంఘం లక్షణాలు, విధులు, సభ్యత్వం, సభ్యత్వం పొందుటకు అర్హతలు, ఆదాయపు పన్ను నిబంధనలు తదితర విషయాలను పూర్తిగా అన్ని సంఘాల లీడర్లకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు, గ్రామ సంఘం పాలకవర్గం అన్ని సంఘాల లీడర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని తిర్మన్‌పల్లి గ్రామ శివారులో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఇందల్‌వాయి ఎస్‌హెచ్‌ఓ మనోజ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు చెందిన పటిబండ్ల సురేష్ (45) మద్యానికి బానిసై సోమవారం తిర్మన్‌పల్లిలో గల అతని సిమెంట్ ఇటుకల తయారీ కేంద్రంలో గల రేకుల షెడ్డులో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్‌హెచ్‌ఓ వివరించారు. మృతుడి భార్య పతిబండ్ల మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.